


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా


శుక్రవారం 11 జులై 2025 పేజీలు 8



## కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్

కేంద్ర కార్యాలయము : మచిలీపట్నం, ఫోన్ : 9866057711

ప్రాంతీయ కార్యాలయము : విజయవాడ, ఫోన్ : 9866057171



నేటి దినపత్రిక సూర్యకు

19వ

వార్షికోత్సవ

శుభాకాంక్షలు

ఎ.శ్యామ్ మనోహర్
సిఈవో, కెడిసిసి బ్యాంక్

నెట్టెం శ్రీ రఘురామ్
చైర్మన్, కెడిసిసి బ్యాంక్, మచిలీపట్నం

### బ్యాంకు అందిస్తున్న సేవలు

- అన్ని బ్యాంకుల కంటె సేవింగ్స్ మరియు టర్మ్ డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకు.
- బ్యాంకు డిపాజిట్ల పై రూ. 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత.
- అన్ని బ్రాంచీలలో ATMల సౌకర్యం.
- ATM లేని గ్రామాలకు మొబైల్ ATM వ్యాన్ సౌకర్యం.
- ఖాతాదారులకు ATM & RUPAY డెబిట్ కార్డుల సౌకర్యం.
- మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా RTGS / NEFT / IMPS సేవల సదుపాయం.
- అన్ని బ్రాంచీలలో ఖాతాదారులకు సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయం.

### MOBILE BANKING APPLICATION

Step 1 :
Open Play Store (Or)
QR COde Scanner

Step 2 :
Search
"Krishna DCCB A.P."

Step 3 :
Scan QR Code
& Download Mobile APP

### ది. 23-4-2025 నుండి డిపాజిట్ల పై చెల్లించు వడ్డీరేట్లు (సం॥నకు)

సేవింగ్స్ డిపాజిట్ల పై - 4.00%

ఫిక్స్డ్ డిపాజిట్ల పై

| | |
|---|---|
| 15 రోజుల నుండి 90 రోజుల వరకు | 6.00 % |
| 91 రోజుల నుండి 180 రోజుల వరకు | 6.50 % |
| 181 రోజుల నుండి 364 రోజుల వరకు | 7.00 % |
| 1 సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు | 7.50 % |
| 3 సంవత్సరముల ఒక్కరోజు మరియు ఆపైన | 8.00 % |

సీనియర్ సిటిజన్స్‌కు 0.75%
పి.ఎ.సి.యస్.లకు 0.75%
} అదనముగా ఇవ్వబడును.

ఇతర వివరములకు మీ సమీప కృష్ణా డిసిసిబి బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు



ప్రభుత్వ తపనంతా

మీ బంగారు భవితకోసమే.. 2



## నేటి దినపత్రిక సూర్యకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



19వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు,సిబ్బందికి శుభాకాంక్షలు.

జిల్లా సహకార శాఖ అధికారి

మరియు కార్యాలయ సిబ్బంది కృష్ణాజిల్లా, మచిలీపట్నం

కె. చంద్రశేఖర్ రెడ్డి
జిల్లా సహకారశాఖ అధికారి



## శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం

రాబర్టు సన్ పేట, మచిలీపట్నం.



19వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.



యం.సత్యప్రసాద్ బాబు, కార్యనిర్వహణ అధికారి



నేటి దినపత్రిక సూర్యకు

## 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




ఎన్.రాయన్న
కార్యనిర్వాహక ఇంజనీర్, కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ

మరియు కార్యాలయం సిబ్బంది కృష్ణాజిల్లా, మచిలీపట్నం

# ప్రభుత్వ తపనంతా మీ బంగారు భవితకోసమే..




**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు**

**సద్వినియోగం చేసుకోండి.. ఉజ్వల కెరీర్ దిశగా అడుగేయండి**

**లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని నిజాయితీతో శ్రమించండి**

**జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలి**

**మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రభుత్వ తపనంతా చిన్నారుల బంగారు భవిత కోసమేనని.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0)లో కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి, విద్యా శాఖమంత్రి చిన్నారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దే శంతో వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నారని.. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పీటీఎం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,453 పాఠశాలల్లో దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మెగా పీటీఎంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశా లలు, జూనియర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్



కళాశాలల్లో కూడా పీటీఎం నిర్వహిస్తున్నటుల తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తోందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని.. మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్, ఐఏఎస్, ఐపీఎస్.. ఇలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని నిజాయితీతో కష్టపడాలని సూచించారు. పాఠశాల దేవాలయం వంటిందని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందని.. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ఇప్పుడు ప్రభుత్వ బడుల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

**హరిత శోభకు గ్రీన్ పాస్‌పోర్టు :** పర్యావరణ పరిరక్షణకు హరిత విస్తీర్ణం పెంపు ఎంతో ముఖ్యమైనదని.. చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేందుకు, సామాజిక బాధ్యతను గుర్తు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ పాస్‌పోర్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తాను నాటిన మొక్క ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా విద్యార్థి పాయింట్లు దక్కించుకునే వినూత్న కార్యక్రమమే గ్రీన్ పాస్‌పోర్టు అని వివరించారు. ఈ పాస్‌పోర్టులో నాటిన మొక్క పేరు, ఆ మొక్క శాస్త్రీయ నామం, విద్యార్థి ఫొటో తదితర వివరాలు ఉంటాయన్నారు. ఆన్‌లైన్ మానిటరింగ్ కూడా ఉంటుందని వివరించారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి లక్షా 61 వేల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ డి.జ్యోత్స్న, భార్గవి తమ అభిప్రాయాలు పంచుకున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంలో పాఠశాల పోషించిన పాత్రను వివరించారు.

**థింక్ బిఫోర్ యూ క్లిక్:** ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సైబర్ దాడులకు గురికాకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ మోసాలను తప్పించుకునేందుకు వీలుంటుందన్నారు. అదేవిధంగా తాత్కాలిక ఉత్తేజం.. శాశ్వత నాశనానికి దారితీసే మాదక ద్రవ్యాలు వ్యక్తుల జీవితాలను, కుటుంబాలను ఎలా చిన్నాభిన్నం చేస్తాయనే విషయాన్ని ఈగెల్ బృందం సహాయంతో వివరించారు. డ్రగ్స్ వద్దు బ్రో.. పోస్టర్లను ఆవిష్కరించారు. తల్లికి వందనం: భారతీయ సంస్కృతీసంప్రదాయంలో మాతృమూర్తి ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా పీటీఎం సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లుల పాదాలను కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. మెగా పీటీఎంలో భాగంగా తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించి, వీజేతలకు బహుమతులు అందజేశారు. అమ్మ పేరిట ఓ మొక్క కార్యక్రమం ద్వారా కలెక్టర్ లక్ష్మీశ.. విద్యార్థులు, తల్లిదండ్రులకు మొక్కలు అందించారు. పాఠశాల ప్రగతి నివేదికను ప్రధానోపాధ్యాయిని వివరించగా.. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కలెక్టర్ లక్ష్మీశ కూడా కోలాటం ప్రదర్శనలో ఉత్సాహంగా పాలుపంచుకొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సెల్ఫీ స్టాండ్ వద్ద ఫొటో దిగారు. పాఠశాల ప్రాంగణంలో ఓ మొక్క నాటారు. కార్యక్రమంలో డీఈవో యువీ సుబ్బారావు, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ షేక్ బాజీబీ, పాఠశాల హెచ్ఎం బి.హేమలత, ఈగెల్ సెల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గన్నవరంలో గాంధీ కొత్త విగ్రహం ఏర్పాటుపై

## హైకోర్టు స్టేటస్ కో..

**గన్నవరం, జూలై 10, మేజర్ న్యూస్ :** గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న గాంధీ విగ్రహం నిర్మాణ పనులు యదార్థంగా నిలుపుదల చేయాలని హైకోర్టు ఆదే శించింది. ఈనెల 7న గన్నవరానికి చెందిన అన్నే విజయ్ కుమార్, సుధా లక్ష్మిలు గాంధీజీ విగ్రహాన్ని రోడ్డు పక్కన ప్రజ లకు ఇబ్బంది కలిగించేలా ఏర్పాటు చేస్తున్నారని హైకోర్టులో ప్రజా పిటిషన్ ( రిట్ పిటిషన్) వేయడంతో న్యాయమూర్తి స్టేటస్ కో ఇచ్చారు. ఈ ఉత్తర్వుల కాపీలను కోర్టు ద్వారా వివిధ శాఖల ప్రభుత్వాధికారులకు పంపారు. ముఖ్యంగా గన్నవరంలోని ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, పంచాయితీ అధికారులకు స్టేటస్ కో నోటీసులు పంపారు. అయితే అధికారులు పట్టించుకోకుండా గాంధీజీ విగ్రహం ఏర్పాటుకు మెటీరియల్ తోలి పనులు చేయడానికి సిద్ధమయ్యారు. హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని పరిస్థితి ఎక్కడ ఉందని పిటిషన్ దారు అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త విగ్రహాల ఏర్పాటు పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనం వృధా చేస్తు న్నట్లు పేర్కొన్నారు. విగ్రహాలు పెట్టడం వల్ల అక్కడ నివాస గృహాలకు, రాకపోకలకు ఆటంకంగా ఉంటుందని, గ తంలో భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన రోడ్ల మధ్య ప్ర జారవాణాకు ఆటంకం కలిగించేటట్లు విగ్రహాలు పెట్టవద్దని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. అయితే గన్నవరంలో ప్రభుత్వ అధి కారులు సదరు తీర్పును ఏమాత్రం పట్టించుకోకుండా, స్వయా నా హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డబ్ల్యూ.పి. 16297/2025 స్టేటస్ కు ఆర్డర్ ఇచ్చినా పనులు చేయడానికి సిద్ధమవడం సరికాదని విజయకుమార్, అన్నె సుధాలక్ష్మి చెప్పారు. ఇప్ప టికైనా రిట్ పిటీషన్లో ' స్టేటస్ కో ' యథాతథస్థితి కొనసాగిం చమని కోరారు. ముఖ్యంగా చెప్పేది ఏమంటే ప్రారంభంలో అధికారులు రెండు విగ్రహాలను రోడ్డు మధ్యలో పెట్టి రింగు రోడ్డుగా మారుస్తామని చెప్పిన మాట ఆ తర్వాత వదిలేసారని తెలిపారు. పాత విగ్రహం పెట్టిన స్థలాన్ని మార్చి షాపులకు ఎ దురుగా ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయడం సబబు కాదన్నారు. ఇక్కడ విగ్రహం పెట్టడం వల్ల వాహనాలు నడిచే దానికి, వ్యాపార దుకాణాలకు వచ్చే వారికి నిత్యం సమస్యలు ఎదురవుతాయన్నారు. అందువల్ల అధికారులు ఆలోచన చేయా లని మనవి చేశారు. అయితే కోర్టు ఆర్డర్స్ ఇచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా విగ్రహం పెట్టిన యడల హైకో ర్టు ఇచ్చిన ఆర్డర్ ను ధిక్కరించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో మెడిటేషన్ సెంటర్


**నందిగామ, జులై 10, మేజర్ న్యూస్:** కోర్టు ప్రాంగణంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, మధ్యవర్తిత్వయిదేశం కోసం, అనే నినాదంతో నందిగామ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్,, 16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నందిగామ సీనియర్ సివిల్ జడ్జి, వి. సత్య లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో మీడియేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి సత్య లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఈ మీడియేషన్ సెంటర్ ద్వారా భార్యాభర్తల కేసులు కానీ, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న భూ వివాదాలు కానీ,సమస్యలు కానీ, కక్షదారుల మధ్యకానీ,సమస్యలు ఏర్పడి నప్పుడు, ఇరువర్గాలవారికి అర్థమయ్యేరీ తిలోవారికి చెప్పి సత్వరంన్యాయం జరిగే విధంగా చేయటానికి, ఇరువర్గాల వారికి సమయం, ఖర్చులు, తగ్గే విధంగా ఉం టుందని, కుటుంబ సభ్యుల మధ్య, కక్ష దారుల మధ్య స్నేహభావం పెంపొందిం చేటందుకు జులై నెల ఒకటి తారీకు నుండి 90 రోజులు మీడియేషన్ సెంటర్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, వారు ఎగ్జిక్యూటివ్ సభ్యులు వేల్పుల కిషోర్. తాడేపల్లి కాంతారావు, సీనియర్ న్యాయ వాదులు, బండి మల్లికార్జు రావు, కన్నెగంటి జీవరత్నం, మన్నెం నారాయణ రావు, కొమ్మినేని మౌళేశ్వరరావు,



పంది ప్రకాష్, చాపరాల శివరామకృష్ణ, యరగొర్ల రామారావు, బొబ్బిళ్ళపాటీ భాస్కరరావు, వేల్పుల స్వామి, కోటా దేవదాస్, షేక్ సైదా, పెసరమిల్లి సురేష్, బొమ్మిశెట్టి ఫనికుమార్, గుడిసె సుమన్, వేల్పుల ప్రభాకర్ రావు, చిరుమామిళ్ల కిరణ్, మీడియేషన్ ట్రైనర్స్, అద్దంకి మణిబాబు, కోయ దివ్య, కక్ష దారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. కొమ్మారెడ్డి పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆదేశాలు, సూచనల మేరకు తల్లిదండ్రుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ యిల్లూరి లీలా కృష్ణ, కృతివెన్ను మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగిశెట్టి సుశ్యాంత్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల విద్యాప్రగతి, ఇతర నైపుణ్యాల గూర్చి వారి తల్లిదండ్రులతో చర్చించే అవకాశం కలుగుతుందని తద్వారా విద్యార్థి సమగ్రాభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా, సెల్ ఫోన్ ప్రభావం పిల్లల పై చాలా ఉంటుందని తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని తెలిపారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిజేశారు. అతిథులు మాట్లాడుతూ ఇటువంటి కార్య క్రమాలు విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు వివరించేందుకు అత్యంత ఉపయోగకరమని తెలియజేశారు. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలని, మగ, ఆడ పిల్లల మధ్య తారతమ్యం బేధం ఉండరాదని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే తల్లికి వందనం విద్యార్థుల భవితకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. తల్లికి వందనం పథకం, మత్తు పదార్థాల దుష్ప్రయోజనాలు, సైబర్ అవేర్నెస్, వంటి అంశాలపై



విద్యార్థులు ఉపన్యసించి అందరిని ఆకట్టుకున్నారు. గత విద్యాసంవత్సరం తరగతుల వారీగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులకు బహుమతులు అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పోటీలు నిర్వహించి బహుమతులు అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఫోటోలు దిగడానికి ఫోటో బూత్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు కార్యక్రమ అనంతరం మొక్కపంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం మెరుగైన దిగుబడిని, మాతృభూమి రక్షణను నిర్ధారిస్తుంది



**విజయవాడ మేజర్ న్యూస్ :** గ్రామీణ భారతదేశాన్ని పరివర్తన చెందించే విషయానికి వస్తే, కేవలం పథకాలు మాత్రమే సరిపోవు. ఒక దార్శనికత, ఒక దిశ, దీర్ఘకాలిక దృక్పథం అవసరం. ఈ దార్శనికత ఇప్పుడు భారతదేశ సహకార ఉద్యమం, వ్యవసాయ సంస్కరణలలో స్పష్టంగా కనిపిస్తుంది. సహకార రంగంలో కొత్త శక్తి తరంగం ఊపందుకుంది. గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, స్వావలంబన గురించి చర్చించినప్పుడల్లా, సహకారం అనే భావన సహజంగానే గుర్తుకు వస్తుంది. అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో, సహకార సంస్థలతో సంబంధం ఉన్న మహిళలు, అట్టడుగు స్థాయి కార్మికులు తమ విజయాలను అద్భుతమైన విశ్వాసంతో పంచుకున్నారు, మార్పు యొక్క గాలులు కాగితంపై మాత్రమే కాకుండా, భూమిపై కూడా వేళ్ళూనుకుంటున్నాయని ప్రతిబింబించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ శ్రేయస్సుకు మార్గం మన గ్రామాల సమిష్టి బలంలో ఉందని నొక్కిచెప్పి అంకితమైన సహకార మంత్రిత్వ శాఖను సృష్టించినప్పుడు ఈ పరివర్తనకు బీజం పడింది. కానీ ఈ విత్తనాన్ని పెంపొందించిన ఘనత కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షాకే దక్కుతుంది – ఆయన సాంప్రదాయ విలువలలో పాతుకుపోయి, ఈ ఉద్యమాన్ని జాతీయ చర్చగా పెంచారు. అంత్యోదయ (చివరి వ్యక్తి యొక్క ఉద్ధరణ) తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందిన షా, సహకార ఉద్యమంతో అనుబంధం కొత్తది కాదు. ఈ రంగంపై ఆయనకున్న లోతైన అవగాహన కారణంగా, ఆయన 2001లో బీజేపీ సహకార సెల్ జాతీయ సమన్వయకర్తగా నియమితులయ్యారు. సహకార సంస్థల పట్ల షా దృష్టి కేవలం రాజకీయపరమైనది కాదు, ఆచరణాత్మకమైనది, లోతైన సానుభూతితో కూడుకున్నది. అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు, మాధవపుర బ్యాంకు వంటి రెండు పనిచేయని సంస్థలను పునరుద్ధరించడం సాధారణ ఘనత కాదు. షా కేవలం మాటల మనిషి కాదని, పరిష్కారాల మనిషి అని ఇది నిరూపించింది. ఇప్పుడు, కేంద్ర సహకార మంత్రిగా, జాతీయ అభివృద్ధి ఎజెండాలో సహకార సంస్థలను కేంద్రంగా ఉంచిన చట్టాన్ని ఆయన పార్లమెంటులో త్వరగా ప్రవేశపెట్టారు. ఈరోజు, సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, సహజ వ్యవసాయం, పాడి విప్లవం, మహిళా సాధికారత, డిజిటల్ పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీలు) వంటి విభిన్న కార్యక్రమాలు సహకార చట్రంలో విలీనం చేయబడ్డాయి. సహజ వ్యవసాయం గురించి అమిత్ షా మాట్లాడేటప్పుడు, అది పర్యావరణ ఆందోళనలకు మించి, భారతదేశ సాంస్కృతిక స్పృహతో ప్రతిధ్వనిస్తుంది. రసాయన వ్యవసాయం నేలను దెబ్బతీయడమే కాకుండా రైతు స్వావలంబనను కూడా దెబ్బతీసిందని ఆయన నమ్ముతున్నారు. రసాయనాల వాడకం వల్ల క్షీణించిన నేల సహజ పద్ధతుల ద్వారా పునరుద్ధరించబడినప్పుడు, రైతు మెరుగైన దిగుబడిని పొందడమే కాకుండా, పునరుద్ధరించబడిన గౌరవాన్ని పొందుతాడు. ఒక వైపు, సహజ వ్యవసాయం అధిక ఉత్పాదకతను నిర్ధారిస్తుందిటీ మరోవైపు, ఇది నేలను కాపాడుతుంది. సహజ వ్యవసాయం కేవలం ప్రత్యామ్నాయం కాదు, అది ముందుకు సాగే మార్గం. 'సహకార్ సంవాద్'లో జరిగిన సంభాషణ సహకారం ఇకపై పాడి లేదా క్రెడిట్ సొసైటీలకే పరిమితం కాదని స్పష్టం చేసింది. ఈ ఉద్యమం ఇప్పుడు ప్రతి గ్రామ గృహానికి చేరుకుంటోంది, ఇక్కడ ఆవు పేడను ఇకపై వ్యర్థంగా చూడరు, కానీ శ్రేయస్సుకు మూలంగా చూస్తారు. పశువుల పెంపకం, సహజ వ్యవసాయం యొక్క కలయిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధి యొక్క కొత్త శిఖరాల వైపు నడిపిస్తోంది. మహిళలు ఇప్పుడు పాల ఉత్పత్తిలో మాత్రమే కాకుండా సేంద్రీయ ఎరువులు, సహజ పురుగుమందుల తయారీలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. నేడు, భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో సహజ వ్యవసాయ నమూనాలు రూపుదిద్దుకుంటున్నందున, సహకార సంఘాలు సేంద్రీయ ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్‌కు నాయకత్వం వహిస్తున్నందున, భారతదేశం తన వ్యవసాయాన్ని దాని మూలాలకు తిరిగి అనుసంధానిస్తున్నట్లు, సహకారం ద్వారా పచ్చని, ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు పయనిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది. సహకార్ సంవాద్ ద్వారా భారతదేశం అంతటా సహకార మహిళలతో షా పాల్గొన్నప్పుడు, అది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం యొక్క వ్యక్తీకరణ. ఈ ఉద్యమం వెనుక సంవత్సరాల అంకితభావం, సంస్థాగత అంతర్దృష్టి, లోతైన సాంస్కృతిక అవగాహన ఉన్నాయి. పరిపాలనా చతురతను తీసుకురావడమే కాకుండా, భారతీయ గుర్తింపులో అంతర్లీనంగా ఉన్న ప్రకృతితో సహకారం, సామరస్యం యొక్క స్ఫూర్తిని కూడా అర్థం చేసుకునే నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమయ్యాయి. ఈ రోజు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో, 'సహకార్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) నినాదం ఇకపై కేవలం నినాదం కాదు, ఇది భారతదేశ ఆర్థిక, సామాజిక పరివర్తన యొక్క సజీవ వాస్తవికతగా మారుతోంది..

## స్వతంత్ర పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్...







**కోడూరు మేజర్ న్యూస్:** స్వతంత్ర పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయన వెంకటేశ్వరరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరె గంగయ్య, ఎంపిటిసి తిమ్మన వెంకట నాంచారయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయన సీతారత్న సాయి బాబు, కాగిత రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెండు ఉమామహేశ్వరరావు పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెన్న గజేంద్రరావు కాగితాల సుదర్శన్, పుష్పడాపుభానుతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదువును మించిన ఆస్తి లేదు

**గన్నవరం, జూలై 10, మేజర్ న్యూస్ :** సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు. డబ్బు, ఆస్తులు శాశ్వతం కాదని విద్యే శాశ్వతమని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తిపాస్తులు అన్ని ఒకరోజులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని కానీ ఉన్నత విద్యను అభ్యసించడం వలన అది జీవితాంతం తోడు గా ఉండటంతోపాటు జీవితంలో స్థిరపడేలా చేస్తుందన్నారు. చదువుకునే టైంలో విద్యార్థులు ఆటపాటలతో ఎంజాయ్ చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందని, ఈ వయసులో బుద్ధిగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు సాధించి జీవితాంతం సుఖంగా బతక వచ్చు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ఐటీ రంగాన్ని విస్తరించడంతో నేడు ఎంతోమంది ఐటీ రంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు



చేయడంతో పాటు స్కూలు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా అందించినట్లు చెప్పారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ఆకాంక్షించారు. అనంతరం నిడమానూరు గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి రవి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, పార్టీ నాయకులు గుడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, మేడేపల్లి రమ, గూడపాటి దుర్గాప్రసాద్, కాసర్నేని రంగబాబు, మద్దినేని వెంకటేశ్వరరావు, జాస్తి విజయభాషణ కుమార్, రిటైర్డ్ లెక్చరర్ గన్నే వెంకట్రావు, విజయకుమార్, తెలుగు యువత నాయకులు పరుచూరి నరేష్, కంచర్ల సూర్య, జనసేన నాయకులు చిమట రవి వర్మ పాల్గొన్నారు.

SCREEN academy
Founder Patron
LODHA FOUNDATION

## స్క్రీన్ అకాడమీని ప్రారంభించి స్క్రీన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్ష లేని కార్యక్రమం అయిన స్క్రీన్ అకాడమీని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్, స్క్రీన్ ప్రారంభించినట్లు ప్రకటించాయి. కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రెసుల్ పూకుట్టి, ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, భారతదేశంలోని అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పనిచేయనుంది. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్ర పాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్‌లను అందిస్తుంది.

## కేజీఎఫ్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో శామ్‌సంగ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్





**విజయవాడ మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్ సెమీకండక్టర్ ఇండియా రీసెర్చ్ తమ తొలి శామ్‌సంగ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా, ఎస్ఎస్ఐఆర్ కోర్ ఇంజినీరింగ్‌తో పాటు ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఆటోమేషన్, రోబోటిక్స్ రంగాల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక పరిజ్ఞానం అందించేందుకు ఐదు ఆధునిక ప్రయోగశాలల అభివృద్ధికి మద్దతు అందిస్తోంది. ఈ చొరవ, దేశంలోని మారుమూల ప్రాంతాల యువతను మార్పు, భవిష్యత్తు ఆవిష్కరణలకు ప్రేరక శక్తులుగా తీర్చిదిద్దేందుకు శామ్‌సంగ్ తీసుకుంటున్న నిబద్ధతకు ప్రతిబింబంగా నిలుస్తుంది.

## డబ్ల్యూఎఫ్-సీ710ఎన్ ఇయర్‌బడ్‌లను విడుదల చేసిన సోనీ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** సోనీ ఇండియా డబ్ల్యూఎఫ్- సీ710ఎన్ ట్రూలీ వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ ఇయర్‌బడ్‌లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇందులో సోనీ నాయిస్ క్యాన్సిలింగ్ టెక్నాలజీ, ఎక్కువ కాలం వచ్చే బ్యాటరీ, ఏఐతో అధిక కాల్ క్వాలిటీ వంటి ఫీచర్లు ఉన్నాయి. డబ్ల్యూఎఫ్-సీ710ఎన్ ఇయర్‌బడ్‌లు అత్యుత్తమ శబ్ద నాణ్యత, కొత్త ఆకర్షణీయమైన రంగులతో వస్తాయి. ముఖ్యంగా గ్లాస్ బ్లూ కలర్‌లో వైవిధ్యమైన డిజైన్‌తో ఉండటంతో పాటుగా ఉపయోగించడానికి సులభమైన ఫీచర్ల శ్రేణి కలిగివుంటాయి, శ్రోతలకు అవసరమైన ప్రతిదాన్ని చిన్న, సరసమైన డిజైన్‌లో ఉంచుతాయి.

## ఎం9ని ఆవిష్కరించిన సామ్సంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ తన సరికొత్తస్మార్ట్ మానిటర్ ఫ్యామిలీని ప్రకటించింది. ఇందులో విలాసవంతమైన ఎం9 (ఎం90ఎస్ఎఫ్), ఎం8 (ఎం80ఎస్ఎఫ్), ఎం7 (ఎం70ఎఫ్) మెరుగైన ఎడిషన్‌లు ఉన్నాయి. శ్రేణి అంతటా అధునాతన ఏఐ ఫీచర్లతో, కొత్త ఉత్పాదనలు పని, వినోదం కోసం మరింత వ్యక్తిగతీకరించిన, కనెక్ట్ చేయబడిన స్క్రీన్‌ను అందిస్తాయి. సామ్‌సంగ్ 4కె క్యూడీ-ఓఎల్ఈడీ అనేది ప్రకాశాన్ని ఏఐతో కలపడం ద్వారా, ఎం9 డిస్ప్లేను మానిటర్ కంటే ఎక్కువ చేస్తుంది. రియల్ టైమ్ పిక్చర్,సౌండ్ ఆప్టిమైజేషన్, సొగసైన ఆల్-ఇన్-వన్ డిజైన్, స్ట్రీమింగ్, వర్క్ టూల్స్ తో సజావైన యాక్సెస్‌తో, ఎం9 షార్ప్, స్మార్టర్, నిజంగా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుందని సామ్‌సంగ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

# పేరెంట్ టీచర్ మీటింగ్ ఒక సువర్ణ అవకాశం



జగ్గయ్యపేట, జులై 10, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక జ్యోతిర్మయి విద్యానికేతన్‌లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో భాగంగా జ్యోతిర్మయి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ వల్లా పురుషు. వెంకటబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట బాబు మాట్లాడుతూ కేవలం పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించటం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి పేరెంట్ టీచర్ మీటింగ్ లు పిల్లల చదువులకు, వాళ్ల నడవడికకు, ఒక అద్భుతమైన అవకాశం అని వెంకట బాబు తెలియజేశారు. దాదాపు ప్రతి పిల్లవాడు పాఠశాలలోనే ఎక్కువ సమయం గడుపుతాడని పిల్లల నడవడిక, బిహేవియర్, వారి తల్లిదండ్రుల కన్నా టీచర్స్ కే ఎక్కువ తెలుస్తుందని, ఇలాంటి మీటింగ్ ల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, వారి ఆరోగ్యం, వారి చదువులు తదుపరి అంశాలపై పేరెంట్స్ టీచర్స్ సమన్వయంతో ముందుకెళ్లే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలియజేశారు. కొందరు తల్లిదండ్రులు మాట్లాడుతూ అక్షరం ముక్క రాకుండా పిల్లలు ఇబ్బంది పడుతున్న రోజుల్లో జ్యోతిర్మయిలో చేర్పించడం వల్ల ఈరోజు నా పిల్లలు అనర్గళంగా మూడు భాషలు మాట్లాడుతున్నారని రాజేశ్వరి అనే పేరెంటు తెలియజేయడం ఆనందంగా ఉందని వారన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడుతూ మన దేశం ఎప్పటి నుంచో అభివృద్ధి చెందుతున్న దేశం గానే ఉందని మనం చదువుకుంటున్నామని మనమందరం కలిసి నా దేశం అభివృద్ధి చెందింది అని గర్వంగా చెప్పుకునే రోజు చాలా త్వరలోనే రాబోతుందని, ఆ రోజు రావాలంటే మీరందరూ ఉన్నత చదువులు చదువుకొని మన తల్లిదండ్రులకి, గురువులకు మన దేశానికి మంచి పేరు తీసుకొచ్చేలా క్రమశిక్షణతో మెదగాలని ఉద్యోగాలు సాధించడానికి తిరిగే రోజుల నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి మీరు ఎదగాలని దానికై ఇలాంటి ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదువుకోవటానికి ఇలాంటి తల్లిదండ్రుల సమావేశాలు బాగా ఉపయోగపడతాయని డైరెక్టర్ వి.సాంబశివ జోషి అన్నారు. ఈ కార్యక్రమంలో దాత జిడుగు శ్రీనివాసరావు, హెడ్ మిస్ట్రెస్. వల్లా పురుషు సులోచనా రాణి డైరెక్టర్ వల్లాపురుషు. సాంబశివజోషి, టీచర్స్ విజయ, రాణి,సంధ్య, పూజిత,సౌజన్య, తేరోజమ్మ, సాయి, గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : స్థానిక గుడ్లవల్లేరు ఏఎన్ఎం అండ్ వివిఆర్ ఎస్ఆర్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురువారం ఎంతో ఘనంగా జరిగింది. వ్యాస పౌర్ణమి సందర్భంగా వ్యాస మహర్షికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో సుమారు 240 మంది తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఏపీ మచిలీపట్నం శాయన సుశీల్ రావు విద్యార్థుల ఉద్దేశించి, మట్టిని నీటితో కలిపి ఇటుకలగా తయారు చేయాలంటే బాగా శ్రమించాలి. అలాగే మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువత బాగా శ్రమించి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని చెప్పారు. ఈ క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనది. అలాగే విద్యా విధానంలో కూడా కొన్ని మార్పులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాక్షిభూత ప్రభుత్వ ఉద్యోగులు పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ -1 గుడ్లవల్లేరు ఏ.జే.ఎల్ నరసింహారావు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ గుడ్లవల్లేరు శాఖ అధికారిణి టి.వాణి విచ్చేసి తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రెసిడెంట్ కె.వి.కృష్ణారావు, పేరెంట్ టీచర్అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఏ. పద్మావతి పాఠశాల ప్రిన్సిపల్ కుంజుమన్, వైస్ ప్రిన్సిపాల్ జిఎం సత్యబాబు, డైరెక్టర్ ఎన్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## గన్నవరం వి. కె. ఆర్. కాలేజీలో..



గన్నవరం, జులై 10, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం కేసరపల్లి వి. కె. ఆర్. కాలేజీ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పిల్లల పురోభివృద్ధికి అధ్యాపకుల పాటు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు అనే విషయాలను రెండు నెలలకోసారి అధ్యాపకులను కలిసి మాట్లాడటం ద్వారా తెలుసుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన వారిని ముందుకు తీసుకువెళ్లడానికి కళాశాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది విద్యలో నూతన పద్ధతులను అవలంబిస్తున్నామని, విద్యార్థికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా పిల్లలు చదువుకోవాలని ఉద్బోధించారు. అనంతరం తల్లులకు పిల్లల చేత పాదాభివందనం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జాషువా, ఆర్ఎస్, లలితా బాయి, తేజో కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మారుతి విద్యానికేతన్ ఆవరణలో ...



నాగాయలంక జులై/10 మేజర్ న్యూస్ : నాగాయలంక మారుతి విద్యానికేతన్ ఆవరణలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల.స్వర్ణలత మారుతి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ మండ వెంకటేశ్వరరావు (బాబు మాష్టార్ ) ఉపాధ్యాయులు తల్లిదండ్రులువిచ్చేసి గురుతర బాధ్యతలు గురించివారి యొక్క పిల్లలపట్ల శ్రద్ధ సబూరి గురించి విచ్చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత గురుతర బాధ్యతలు గురించి వివరించి ఉన్నారు.

## కమ్మనమోల సాయిబాబా మందిరంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవము



నాగాయలంక జులై 10 మేజర్ న్యూస్ : నాగాయలంక మండలం కమ్మనమోల గ్రామంలో షిర్డీ సాయిబాబా వారి దేవాలయ ప్రాంగణంలో జరిగిన షిరిడి సాయి బాబా వారి గురుపూజ మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాలు వైభోగంగా జరిగినవి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత విక్కుర్తి శ్రీనివాసరావు విచ్చేసి షిరిడి సాయిబాబా మందిరములో పూజా కార్యక్రమాలు చేసి షిరిడి సాయినాధునకు పాలాభిషేకము చేసి పూజాహారతులు తీసుకొని దేవస్థానమునకు విచ్చేసిన సందర్భముగా దేవస్థాన దర్శకర్త నాగమల్లేశ్వరరావు శాలువాతో సత్కారం చేసినారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం భక్తులందరితో కలిసి భోజన ప్రసాదం చేసినారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




నాగాయలంక జులై 10 మేజర్ న్యూస్ : నాగాయలంక మండలం నాగాయలంక గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల గురుపూజ మహోత్సవము వైభోగముగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ డే 2.0 విధానంపై విద్యార్థినీ విద్యార్థులకు దృశ్య రూపంలో ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు కలగజేయు చున్న వివిధ పథకాల గురించి వివరించిముందు తరాల వారికి విద్యాభ్యాసము విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ వారి విద్యాభ్యాసము జరుగు విధానముగురుతర బాధ్యతలు గురించి సవివరముగా వివరించియున్నారు కార్యక్రమంలోజిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం పనింద్ర నాగాయలంక విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులువిద్యను బోధించు ఉపాధ్యాయులు విచ్చేసిపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వారి మానసిక పరిస్థితుల గురించి తల్లితండ్రులకు తెలియజేసి గురుతర బాధ్యతలు నిర్వహించవలసిందిగా తెలియపరిచి ఉన్నారు నాగాయలంక మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు రేమాల వారి పాలెం తలగడదీవి గణపేశ్వరం స్వర్ణ గొంది దీన దయాలపురం నాలి బర్రెంకుల సంగమేశ్వరం పాత ఉపకాలి కమ్మనమోల భావదేవరపల్లి చోడవరం నంగెగడ్డ పర్రచివర పెద్దపాలెం ఏటిమొగ కమ్మవారిపాలెం గుల్లలమోత ఎదురుమొండి నాచుకుంట యేసుపురంగ్రామాల్లో కల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులుకు విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు పైన విద్యార్థుల భవిష్యత్తు పైన అవగాహన కల్పించినారు.





## సాయినామ సంకీర్తన గురుపూజ మహోత్సవముతో మార్మోగిన షిరిడి సాయినాధుని మందిరములు

నాగాయలంక జులై 10 మేజర్ న్యూస్ : నాగాయలంక మండలం నాగాయలంక గ్రామంలో జరిగిన షిరిడి సాయిబాబా జ్ఞానమందిరములోని సాయిబాబా వారికి పాలాభిషేకము వివిధ పరిమళ పుష్పాలతోపుష్పాలంకరణ జరిగినది ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామ సంకీర్తనతో భక్తిపారవశ్యముతో భజనలు చేయుచు నాగాయలంకమండలంలో ఒక్కపల్లవారిపాలెం భావదేవరపల్లి నంగెగడ్డ తలగడదీవి దేగల వారి పాలెం టీ కొత్తపాలెం గుల్లలమోత కమ్మవారిపాలెం ఏటిమొగసాయి మందిరములలో గురు పూజ మహోత్సవములు వైభోగవముగా జరిగినవి అనంతరము అన్నదానము ప్రసాదములు భక్తులకు అందించినారు.

### గురు పూర్ణిమ పురస్కరించుకొని

## సాయి బాబాకి ప్రత్యేక పూజలు





కంచికచర్ల జులై 10 మేజర్ న్యూస్ : స్థానిక రామాలయం లో, శ్రీ శివ సాయి క్షేత్రంలో, మోడల్ కాలనీల్లో ఉన్న సాయి బాబా ఆలయాల్లో గురు పౌర్ణమి మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున నుండే బాబా వారికి కాకడ హారతి, పంచా మృతాలతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి చేసిన అలంకరణ పలువురిని ఆకట్టుకుంది. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలను సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి సాయి బాబా వారిని దర్శించుకున్నారు.సాయి బాబా ఆశీస్సులతో,దాతల సహకారంతో రామాలయంలో, అన్నదాన కార్యక్రమానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. పెద్ద ఎత్తున భక్తులు సాయి బాబాను దర్శించుకుని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమిని రోజు వ్యాస మహర్షి జన్మతిథి కావున మహా పర్వ దినంగా భక్తులు భావిస్తుంటారు. మండల కేంద్రంలోని మండలంలోని బాబా దేవాలయాల్లో విశేష పూజలు అన్న సమారాధనలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు





**నందివాడ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్‌కు గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. విద్యా సంస్థల గేట్ల వరకే పరిమితమైన తల్లిదండ్రులను పిల్లల భవిష్యత్తులో భాగస్వామ్యం చేయడం గొప్ప కార్యక్రమం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. నందివాడ మండలం రుద్రపాక జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు తిలకించిన అనంతరం మెగా పీటీఎం సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పలువురు తల్లిదండ్రులు, అధ్యాపకులు పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాము స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరదాగా మాట్లాడుతూ వారితో కలిసి ఎమ్మెల్యే రాము మధ్యాహ్నం భోజనం చేశారు. మెగా పిటిఎం సమావేశంలో గుడివాడ నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ నుకాలమ్మ, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,డి.సి చైర్మన్ నానారావు, టిడిపి నాయకులు అందుగుల యేసుపాదం,ఉప్పల వెంకటేశ్వరరావు, శ్రీను, మురళి, కళాశాల ప్రిన్సిపల్ పీబి సాల్మన్ రాజ్, ఎంఈఓ డేవిడ్ రాజ్, అధ్యాపకులు శ్రీనివాస్, కావూరి నిర్మల కుమార్, సందీప్, బుజ్జిబాబు, సింధూర, శాంతి కుమారి, భాగ్యలత, నిర్మల,కానూరు వెంకటేశ్వరరావు, పీవీ నరసింహారావు,జ్యోతి, మూర్తి, లక్ష్మీ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేశాం. 30 కంపెనీల ఆధ్వర్యంలో ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. ఇంటర్వ్యూ ఎలా ఉంటుందో చెప్పడమే లక్ష్యంగా 13 నుండి 15 వరకు నేషనల్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నాం. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఎవరైనా రిజిస్టర్ చేసుకోవాలి. అందరికీ సమయం కేటాయించి ఉద్యోగాలు కల్పించబోతున్నాం. మేఘా లాంటి పెద్ద కంపెనీలు సైతం రాబోతున్నాయి. ఆక్వా రంగంలో ఉన్న ప్రసిద్ధ కంపెనీలను కూడా జాబ్ మేళాకు ఆహ్వానిస్తాం ఇప్పటికే ఆర్ ఎ యం పీ కార్యక్రమంలో 800 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.వారిని పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. యం ఎస్ యం ఈ, పీఎం విశ్వకర్మ లాంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.చిన్న యూనిట్ ఏర్పాటు చేసినప్పటికీ.. తర్వాత తర్వాత మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వాలు సహకారం అందిస్తాయి.జాబ్ మేళా వివరాలను గడప గడపకు వెళ్ళి సచివాలయ సిబ్బంది వివరించాలి.పార్టీ నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీ సీ ఎం ఎస్ ఛైర్మెన్ బండి రామకృష్ణ, టీడీపీ సినియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుంచె నాని, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శాకంభరి దేవి ఉత్సవాలు



**గన్నవరం, జూలై 10, మేజర్ న్యూస్ :** గన్నవరం పట్టణంలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ వద్ద గల శ్రీ గణపతి సుబ్రహ్మణ్య సహిత శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి దేవస్థానంలో శాకాంభరీ దేవి ఉత్సవాలు, అమ్మవారికి సారే గురు పౌర్ణమి, గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శ్రీ శాకాంభరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవస్థానంలో శ్రీ శాకాంబరి ఉత్సవాలు నిర్వహించినట్లు వేద పండితులు దిలీప్ కుమార్ ఆచార్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు



**నందిగామ, జులై 10, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ బాబు, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలలో పాఠశాల కార్యక్రమాలలో మండవ కృష్ణ కుమారి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ని ఉద్దేశిస్తూ ఎంతో ఉన్నత విద్యను అభ్యసించి దశాబ్ద కాలం పాటు రాజకీయ రంగంలో ఎన్నో ఒడి దుడుకులు తట్టుకుంటూ ప్రజాసేవలో అనునిత్యం భాగస్వామి అయి ఉండి తన తండ్రి స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు ఆశయ సాధనలో భాగంగా ఇటీవల కాలంలో లా సెట్ ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణత స్కోర్ చేసి ఇప్పటికీ ఎప్పటికీ నేటి విద్యార్థినీ విద్యార్థులకు మేడం స్ఫూర్తి తీసుకుంటూ ముందు కెళ్ళాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, ఎమ్మార్వో సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, షేక్ కాజా, దాసరి సత్యం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్, జేసిని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్ఓ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం కలెక్టరేట్ లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మను నూతన డిఎస్ఓ కె.మోహన్ బాబు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనరేట్ నుండి కృష్ణాజిల్లా డిఎస్ఓగా బదిలీపై వచ్చిన మోహన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## అవనిగడ్డలో ఘనంగా గురుపూజోత్సవం




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి పురస్కరించుకుని అవనిగడ్డలోని పలు సాయిబాబా ఆలయాలు భక్తులతో బారులు తీరి కనిపించాయి. స్థానిక గాంధీ క్షేత్రంలోని సాయిబాబా గుడి వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ రోడ్ లోని శ్రీ దత్త సాయి మందిరంలో పూర్వ గురువులైన దీవి సారంగపాణి అయ్యంగార్ దంపతులకు పాదాలు కడిగి ఆశీర్మంవాదం అందుకున్నారు. మండల పరిధిలోని పులిగడ్డ సాయిబాబా ఆలయం వద్ద భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఉన్న సందర్భంగా భక్తులు వేలాదిగా పాల్గొని పెద్ద ప్రసాదాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాలలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, ఎస్ వి ఎల్ క్రాంతి విద్యాసంస్థల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు, అన్నపురెడ్డి హిమగిరి పాల్గొన్నారు.

## శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు రూ.45 లక్షల విలువైన 150 ట్రై సైకిల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. సీఎస్ఆర్ నిధులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం, అనివార్య కారణాలతో కదల్లేని స్థితిలో ఉన్నవారికి వాహనాలు సమకూర్చడం మానవతా దృక్పథానికి నిదర్శనం దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తోంది.గతంలో రూ.3000 పెన్షన్ అందిస్తే కూటమి ప్రభుత్వం రూ.6000 పెన్షన్ అందిస్తోంది.మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పెన్షన్ ఘనత కూటమిదే ప్రభుత్వాలతో పాటుగా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షణీయమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీ సీ ఎం ఎస్ ఛైర్మెన్ బండి రామకృష్ణ, టీడీపీ సినియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుంచె నాని, నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి హాజరైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం లోని కానూరు పంచాయతీలో ఉన్నటువంటి వన్నారు కానూరు జిల్లా పరిషత్ హైస్కూల్, చిన్న కానూరు ఎలిమెంటరీ స్కూల్, వన్నారు ఎలిమెంటరీ స్కూల్, పెద కానూరు ఎలిమెంటరీ స్కూల్స్‌లోలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ హాజరయ్యారు. ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో గోపు సత్యనారాయ ముఖాముఖీ నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తదనంతరం అయన మాట్లాడుతూ కానూరు పంచాయతీ లో 421 విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా ఒకొక్క విద్యార్థి కి 13000 వేల చొప్పున మొత్తం 54,73,000 రూపాయలు కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లి ఖాతాలో జమచేసిందని అన్నారు.ప్రతి ప్రతి విద్యార్థి కూడా పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు.సదరు కార్యక్రమంలో జనేసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్,పీత రాము,బొమ్మిడి ఏడుకొండలు ఈవన యేసు, బొలిశెట్టి నాని, వీర చిన్న, హైస్కూల్ హెచ్ ఎం, టీచర్స్,ఎలిమెంటరీ స్కూల్ హెచ్ ఎం, టీచర్లు,మొదలగు వారు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పన్యారం సాంబశివరావుకి ఘనంగా సన్మానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో మచిలీపట్నం స్థానిక ప్రపంచ రచయిత కవి సాహితీవేత ఆచార్య పన్యారం సాంబశివరావుని ఘనంగా సత్కరించి అభినందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 712 అవార్డులు పొందిన వ్యక్తి మన జిల్లా మచిలీపట్నం వాసి కావటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. 30 దేశాలు 28 రాష్ట్రాలు 9 కేంద్ర ప్రాంతాలు నుండి అవార్డులు పొందాలని త్వరలో పద్మశ్రీ అవార్డు కూడా రావాలని నేను కూడా కృషి చేస్తానని అన్నారు వీరితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు పంతం వెంకట గజేంద్రరావు యేసు రాజు,గంట సతీష్, బొడ్డు సునీల్, గొర్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు కృషి చెయ్యాలి

**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరులోని మండల ప్రాథమిక పాఠశాల,, జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జి. కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొన్నారుఎంపీపీ వేముల కొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు, తల్లితండ్రులు కూడా కృషి చెయ్యాలని, వారికి చదువు పట్ల ఆసక్తిని, సమాజంలో స్థితి గతులను తెలియజేయాలనీ,చదువుతో పాటు క్రీడలు, సంగీతం ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారి ఆషాడ సారె సమర్పణ



**నందిగామ, జులై 10, మేజర్ న్యూస్:** మండలం లోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన నాయకులు ఎర్రబడి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆషాఢ మాసం సందర్భంగా సత్యమ్మ తల్లి అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి విశ్రాంత ఐపీఎస్. తంబళ్ళపల్లి రవి కుమార్ మూర్తి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం జనసేన నాయకులు నాయిని సతీష్, వడ్డెల్లి సుధాకర్, కొమ్మవరపు నరసింహ స్వామి, తోట సాయి, సూర సత్యనారాయణ, పుప్పాల భరత్ సాయి, బండారుపల్లి సత్యనారాయణ, చలమల పురుషోత్తం, చలమల మధు, బొమ్మిశెట్టి భాస్కరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, పూరమ కాలేశ్వరరావు, కొమ్మ నరేష్, పురం శెట్టి నాగేంద్ర, తోట మణికంఠ, కొట్టే వెంకట నరసమ్మ, కొట్టే బద్రి, బోయిన శ్రీనివాస్, చలమల సౌందర్య, జన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మ గుడిలో ఘనంగా ఆషాఢ సారె మహోత్సవం





**గుడ్లవల్లేరు జూలై 10 మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆషాఢ సారె మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు లచే ఆషాడ సారె సమర్పణ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమములో గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టి ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, వేమవరం సర్పంచ్ మన్నెం పద్మావతి, గుడ్లవల్లేరు ఎఎంసి చైర్మన్ పొట్లూరి రవికుమార్, గుడివాడ మాజీ మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ సాయన పుష్పవతి, గుడ్లవల్లేరు మండలం నాయకులు వల్లభనేని బాబురావు, గరికిపాటి రాంబాబు(చిన్నా), ఈడే మోహన్, బొల్లా అంకాలరావు, కూటమి నాయకులు, మాజీ ట్రస్ట్ బోర్డ్, చైర్మెన్లు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, పరిసర గ్రామ సువాసినులు వారికి ఎదురేగి దేవస్థానం సాంప్రదాయములో స్వాగతం పలికారు. సారె సమర్పణ అనంతరము కార్యక్రమములో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదముల వినియోగము జరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపినారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే విద్యార్థులు అభివృద్ధి పథంలోకి వస్తారు







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులలో వికాసం, మంచి భవిష్యత్తు దిశగా వారిని సక్రమ మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, అన్నారు.గురువారం వీరప్పనేనిగూడెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎస్పీకి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల విజయానికి మెరుగైన నైపుణ్యాలు ఎంతో అవసరం. మారుతున్న కాలానికి అనుగుణంగా చురుకుతనం, సునీతత్వం, బాధ్యతాయుగంగా ఆలోచించే ధోరణి పెంపొందించుకోవాలని తెలిపారు.మార్కుల వెంట పరిగెడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. దీని తగ్గించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా ముందడుగు వేయాలి. మాదక ద్రవ్యాల వ్యసనాలు, సోషల్ మీడియా వ్యసనం నుండి వారిని దూరంగా ఉండడానికి బాధ్యతాయుతంగా తల్లిదండ్రులు వ్యవహరించాలి.విద్యార్థుల యొక్క కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం ఓ కంట కనిపెడుతూ వారు చేసే పనులపై దృష్టి కేంద్రీకరించాలి. మీకు ఏ సమస్య ఉన్న మీ తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతో ధైర్యంగా తెలుపుకొని ఆ సమస్య నుంచి ఉపశమనం పొందాలి గాని దానినే తలుచుకుంటూ నిరుత్సాహపడకూడదు. ఏదైనా సమస్య వస్తే దానిని ఎదురుగా నిలబడి పోరాడాలని, తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు పెంచే దిశగా అడుగులు వేయాలని తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక, మానసిక, శారీరక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు.విద్యార్థులకు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, ఇతర రకాలైన నేరాల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలి.అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల అందరితో కలిసి సరదాగా కాసేపు ముచ్చటించి, కలిసి భోజనం చేశారు.తదుపరి గురుకుల పాఠశాల చుట్టూ రక్షణ కోసం ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పరిశీలించి వాటి పనితీరు సక్రమంగా ఉన్నది లేనిది, వాటి మోనిటరింగ్ ఏ విధంగా ఉన్నది, ప్రిన్సిపల్ రూమ్‌లో ఉన్న మోంటరింగ్ సిస్టం ద్వారా చూసి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల పాఠశాల యొక్క విధానం అక్కడ ఏర్పాట్లు పరిస్థితులకు గురించి సంతృప్తి వ్యక్తం చేసి ప్రిన్సిపల్ రూమ్ గల రికార్డులో రాసి,యాజమాన్యాన్ని అభినందించారు.

# పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం





**తోట్లవల్లూరు జూలై 10 మేజర్ న్యూస్ :** పాఠశాలలోను తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించడం పండుగ వాతావరణం కలిగిస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో భాగంగా ఆయన మర్ల పరిధిలోని పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం ద్వారా నేటి బాలలు రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో నేటి యువతకు బంగారు భవిత కల్పించాలనే ఆశయంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ఇటువంటి సమావేశాల ద్వారా తమ పిల్లల విద్యాభ్యాసం, ఇతర వ్యాపకాలు గురించి చర్చించుకునే మంచి అలవాటును ఈ మంచి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పాఠశాలల్లో అవసరమైన అన్ని రకాల వసతులను సమకూర్చడంతో పాటు పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరుతో నగదును జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఉచితంగా యూనిఫామ్, షూస్, టెక్స్ట్ బుక్స్, నోటు పుస్తకాలు, బ్యాగులను కూడా ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందన్నారు. ఇటువంటి సమావేశాల ద్వారా విద్యా వ్యవస్థలో ఏమైనా లోటుపాట్లు ఉన్నా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల దృష్టికి తేవడం ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించి వాటిని సరిదిద్దే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం సమకూరుస్తున్న వనరులను వినియోగించుకుని ఉత్తమ విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత శిఖరాలకు ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు నడుచుకోవాలని ఎమ్మెల్యే కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు గ్రామ సర్పంచ్ ఎన్ గంగాభవాని జడ్పిటిసి సభ్యులు జొన్నల రామమోహన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు మరీదు వెంకట శివ మధుబాబు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి దాడిశెట్టి నరేష్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి సంతోష్ కుమారి రిటైర్డ్ ఎంఈఓ పి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన ఎమ్మెల్యే కుమార్ రాజా విద్యార్థులను అభినందించారు.

# పి4 పథకంలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యం అవ్వాలి

**నందిగామ, జులై 10, మేజర్ న్యూస్:** ఉత్తర అమెరికా సంఘం ఆధ్వర్యంలో జరిగిన 24 వ తానా సభల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. చంద్రబాబు విజన్ 2020 ను అందిపుచ్చుకున్న మీరు అందరూ ఈరోజు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉంటూ జన్మభూమి మీద మమకారాన్ని చూపిస్తూ పుట్టిన గ్రామ అభివృద్ధికి మీరు చేస్తున్న సహాయాలు అభినందనీయం అన్నారు.2021 ఆగస్టు 31 న నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్‌లో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ చేశారు.2024 ఫిబ్రవరి లో తానా ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించారు. అంతే కాదు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి, రైతులకు పంటలు కాపాడుకునేందుకు ఉచితంగా పట్టాల పంపిణీ, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ ల పంపిణీ ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు తానా వారి ఆధ్వర్యంలో మా నియోజకవర్గంలో నిర్వహించిన ప్రతి ఒక్క తానా, తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.4 వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు దగ్గర నుండి విధ్వంసమైన



రాష్ట్రాన్ని సరిదిద్దుతూ ప్రజలకి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేయడానికి అలుపెరగకుండా రోజుకు 18 గంటలు చంద్రబాబు పని చేస్తున్నారు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ గ్రామాలను అభివృద్ధి చేసే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేశారు. నేడు పి 4 పథకం ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారు వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనమీద ఉంది. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన తానా సభ్యులకు అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి




పెదపారుపూడి జూలై 10 మేజర్ న్యూస్: పిల్లల భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పై కూడా బాధ్యత ఉందని, వారికి మంచి అలవాట్లు నేర్పడంతో పాటుగా ఇంటివద్ద చదువు పట్ల శ్రద్ధను పురిగొల్పే విధంగా తల్లిదండ్రులు ఉండాలని ఎంపిడీఓ జె.విమాదేవి సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అన్ని పాఠశాలల లోనూ నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్ మెగా మీట్ కార్యక్రమం లో భాగంగా మండలం లోని గుర్విందగుంట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడీఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం వివరించారు. ఎంపిడీఓ విమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పాలని, ముఖ్యంగా చరవాణులకు దూరంగా ఉంచాలని, ఇచ్చిన హోమ్ వర్క్ ఎలా చేస్తున్నారో పరిశీలించాలన్నారు. డిప్యూటీ ఎంపిడీఓ వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టపడి, చదువుకోసం కష్టపడి చదివితే భవిష్యత్ బంగారు మయం అవుతుందని, కేవలం చదువు ఒక్కటే మనిషిని ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి చేరుస్తుందన్నారు. అనంతరం తల్లులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలయిన మాధవి, లావణ్యలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం క్రింద అందిస్తున్న ఆహారమును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని మాధవి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, నాయకులు దుంగా ప్రసాద్, దుంగా రాజ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర గౌరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## పమిడిముక్కలలో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం

పమిడిముక్కల జూలై 10 మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.దుర్గా భవాని ఈ సమావేశానికి అధ్యక్షుడు వహించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ చిన్నారుల పట్ల ప్రేమతో మెలగాలని తెలిపారు. ముఖ్య అతిథి గా ఐసిడిఎస్ పి.డి.వై.ఎస్.ఎం.ఎన్.రాణి మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన మార్గంలో నడవాలని దీనికి తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. జడ్పిటిసి సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి మాట్లాడుతూ ఇంటి దగ్గర, పరిసర వాతావరణం చక్కదిద్దుకోవాల్సిన భాధ్యత తల్లిదే నని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు భవాని, గ్రామ సర్పంచ్ యం.సునీత, ఎంఈవో శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారికి వాహనోత్సవం



జగ్గయ్యపేట జూలై 10 మేజర్ న్యూస్ : పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న వేదాద్రి గ్రామం, శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సరము ఆషాఢ శుద్ధ త్రయోదశి మంగళవారం నుండి జరుగుచున్న పవిత్రోత్సవములలో మూడవరోజు అనగా ది. 10-07-2025 న గురువారం ఉదయం గం. 7.00 ల నుండి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిధ్యానారాధనలు, అష్టకలశారాధన అభిషేకములు, శ్రీ వారికి పవిత్రారోహణ కార్యక్రమములునిర్వహించబడినవి. రాత్రి గం. 7.30 నుండి అగ్నిధ్యాన ఆరాధనలు, ప్రధాన హోమము, వాహనోత్సవ కార్యక్రమములు జరుపబడును. రేపు అనగా ది. 11-07-2025 ఆఖరిరోజు శ్రీ స్వామి వారి కళ్యాణము నిర్వహించబడును కావున భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామి వారి కళ్యాణమును తిలకించి తీర్థ, ప్రసాదములు స్వీకరించవలసినదిగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.

## కాకతీయ అపోలో విద్యాసంస్థలలో ఘనంగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

నందిగామ, జూలై 11, మేజర్ న్యూస్: పట్టణంలోని కాకతీయ అపోలో విద్యాసంస్థలలో గురువారం రోజున గురుపూర్ణిమ, మెగా పేరెంట్స్ – టీచర్ల సమావేశం 2.0 ను పాఠశాల కరెస్పాండెంట్ కాపా రవీంద్ర వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేతలు కాపా రవీంద్ర, కాపా భారతి మాట్లాడుతూ లు మెగా పేరెంట్స్ – టీచర్ల సమావేశం యొక్క విశిష్టత, స్కూల్ కి సంబంధించిన పురోగతి గురించి తెలియజేశారు. ఈ క్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, విధ్యా శాఖా మంత్రి నారా లోకేష్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఆత్మీయ సమావేశాలు



పెదన, మేజర్ న్యూస్ : విద్యార్థుల విద్య ప్రమాణాలు విద్య మెరుగుపరిచేందుకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు పట్టణంలో గల బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్, బొడ్డు నాగయ్య జూనియర్ ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రులు ఉపా ధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఎంత శ్రద్ధ ఉంటుందో తల్లిదండ్రులు కూడా అంతే శ్రద్ధగా ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యను అభ్యసించాడు కాబట్టే విద్యార్థులు పట్ల ఇంత శ్రద్ధ వహిస్తున్నారని చెబుతూ తల్లిదండ్రుల కమిటీ కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అంతేగాక మౌలిక వసతులపై కూడా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి నెల తమ విద్యార్థి యొక్క నడవడికను గుర్చి తెలుసుకోవడానికి పాఠశాలకు తప్పక రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళా శాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, పట్టణ టిడిపి నాయకులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హనుమంతపురంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం

పమిడిముక్కల జూలై 10 మేజర్ న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం (గడ్డిపాడు) గ్రా మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ లింగనేని బాబురావు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిట పాలకవర్గ సభ్యుడు యెందూరి పిచ్చేశ్వరరావు, రాజులపాటి రామాంజనేయ ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ ఐల నాగలక్ష్మి, రాజులపాటి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు స్కూలుకి వెళ్లి ఏమి చదివి వస్తున్నాడు ఇంటికి వచ్చాక తల్లిదండ్రులుగా మనం పిల్లలకి ఏమి నేర్పిస్తున్నాము అనే దానిపై తల్లిదండ్రులు ప జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు హోంవర్క్ ఏమి ఇస్తున్నారు అని తల్లిదండ్రులు అరా తీయాలని క్రమశిక్షణగా మెలగాలని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు నాయకులు సూచనలు అందించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన వైసీపీ నాయకులు



పమిడిముక్కల జూలై 10 మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పమిడిముక్కల కు చెందిన వైయస్సార్సీపీ నాయకులు మన్నే కిషోర్ అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న మండల వైయస్సార్సీపీ నాయకులు గురువారం ఆయనను కలసి ఆరోగ్య క్షేమములు అడిగి ధైర్యం చెప్పారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇదే గ్రామానికి చెందిన గుర్విందపల్లి సీతయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ సభ్యులు గుర్విందపల్లి వంశీ, జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి బోసుబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి చంద్రపాల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రెపూడి బుజ్జి తదితర నాయకులు పాల్గొని బాధితులను పరామర్శించారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్



నందిగామ, జూలై 10, మేజర్ న్యూస్: కోనయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ జడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో గుత్తికొండ రాంబాబు,సర్పంచ్ మార్నపూడి వెంకట్రావమ్మ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మార్నపూడి జానకోటయ్య గ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను చక్కగా వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఫోటో బూత్ పలువురిని ఆకర్షించింది తల్లిదండ్రులు ఫోటో బూత్‌లో ఫోటోలు దిగుటకు ఆసక్తి చూపించినారు.తల్లిదండ్రులకు ఆటల పోటీలు, తల్లికి వందనం కార్యక్రమంలో విద్యార్థులు తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు.

## వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేసిన కమిషనర్ జి లోవరాజు



నందిగామ, జూలై 10, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు గురువారం మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు బెల్లంకొండ వారి పాలెం నుడి నందిగామ పట్టణానికి సరఫరా అగు ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ప్లాంట్ తనిఖీ చేశారు. అంతేకాకుండా అనాసాగరం వద్ద కొత్తగా నిర్మాణము చేయబోవు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించారు. నందిగామ పట్టణములో ప్రధాన రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద వార్డులో సరఫరా అవుతున్న రక్షిత మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి, ట్యాంక్ క్లీనింగ్ వివరాలను అక్కడి రిజిస్టర్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు.పట్టణములో నూతనముగా నాలుగు జోన్లలో నిర్మించే వాటర్ ట్యాంక్ ల స్థలాలను పరిశీలించారు. గుడిమెట్ల మంచినీటి స్కీం వద్ద ఏ ఐ బి పథకము ద్వారా నిర్మాణము చేయబోవు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



తోట్లవల్లూరు జూలై 10 మేజర్ న్యూస్ : తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామం వద్ద ఏనుగుల కోడు డ్రైన్ పై గల వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిగా శిథిలం కావడంతో నూతన నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం శంకుస్థాపన చేశారు. ఉయ్యూరు నుండి పెనమకూరు పోవు ప్రధాన రహదారిపై గల ఈ వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపధ్యంలో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 90 లక్షల రూపాయలు మంజూరు కాగా నిర్మాణ పనులను కుమార్ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

పామర్రు జూలై 10 మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రమైన పామర్రు లోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచి కేతావత్తు కస్తూరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్.లక్ష్మి శిరీష, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లూరుపల్లి చక్రవర్తి, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాదరావు ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే గ్రీన్ పాస్ పోర్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు.

పోషకాహార భద్రతను నిర్ధారించడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడంలో

# ఉద్యానవన రంగానిది కీలక పాత్ర

## రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్



**గన్నవరం (ఉంగుటూరు) జూలై 10, మేజర్ న్యూస్ :** పోషకాహార భద్రతను నిర్ధారించడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఉద్యానవన రంగం కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరంలో గురువారం పశ్చిమ గోదావరి జిల్లా, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ 6వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించి డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (ఐ సి ఏ ఆర్-ఎన్ ఏ ఏ ఆర్ ఎం) డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్నాతకోపన్యాసం చేశారు. విశ్వవిద్యాలయ కులపతి అనుమతితో ఉపకులపతి కె గోపాల్ స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన విశ్వవిద్యాలయం ఏర్పాటు, పుట్టుపూర్వోత్తరాలు, అందిస్తున్న కోర్సులు, సాధించిన విజయాలు వివరించారు. బంగారు పతకాలు సాధించిన 10 మంది విద్యార్థులు, 38 మంది పీహెచ్ డీ స్కాలర్లు, 119 మంది పీజీ, 1152 మంది బీఎస్సీ (ఆనర్స్) పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేశారు. అదేవిధంగా 2023 నుంచి 2025 వరకు అత్యుత్తమ సేవలు అందించిన వెంకటరామన్న కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ వి దీప్తి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా లలిత కదరి, ఉత్తమ పరిశోధన శాస్త్రవేత్తగా వి శివకుమార్ లకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి మాట్లాడుతూ ఏ విశ్వవిద్యాలయ విద్యా ప్రయాణంలోనైనా స్నాతకోత్సవం ఒక చిరస్మరణీయ సందర్భాన్ని సూచిస్తుందని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగం కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయం నుండి డిగ్రీలు పొందుతున్న విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలియజేస్తూ, నేటి స్నాతకోత్సవ వేడుక లోతైన ప్రాముఖ్యతను కలిగి ఉందని, ఇది ప్రతి విద్యార్థి అవిశ్రాంత కృషి, విజయాల గుర్తింపును, ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. విద్యా కార్యకలాపాలలో ఒక అధ్యాయాన్ని ముగించి వారి జీవితాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని, ఇది గ్రాడ్యుయేట్లకు మాత్రమే కాకుండా, ఈ ప్రయాణంలో వారికి మద్దతు ఇచ్చిన వారి తల్లిదండ్రులు, కుటుంబాలకు కూడా గర్వం, విజయంతో నిండిన క్షణంగా ఆయన పేర్కొన్నారు.తొలుత కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఉప కులపతి కె గోపాల్ ఘన స్వాగతం పలికారు. స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరం వెలుపల పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా మందిరంలో అకడమిక్ కౌన్సిల్ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి ఆయనను ప్రత్యేక పోలీసు బ్యాండ్ మేళంతో వేదిక వద్దకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి శ్రీనివాసులు, బోర్డు మెంబర్లు, అకడమిక్ కౌన్సిల్, ఇతర ప్రొఫెసర్లు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై జగన్మాత దీవెనలు ఉండాలి





**గుడ్లవల్లేరు జూలై 10 మేజర్ న్యూస్ :** అమ్మలు గన్న అమ్మ జగన్మాత శ్రీ కొండాలమ్మ అమ్మవారి చల్లని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో రైతన్నల జీవితాల్లో వెలుగులు నిండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా జరుగుతున్న శ్రీ శాకంబరీ దేవి వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా దేవాదాయ అధికారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా అమ్మవారికి సమర్పించనున్న ఆషాఢ సారె(పట్టు వస్త్రాలను) శిరస్సుపై ఉంచుకొని ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేల హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావులు ప్రదక్షిణలు చేసి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి సమర్పించారు.శ్రీ శాకంబరీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే రాము,రావి, కూటమి నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,రావి వారితో ఉన్న కూటమి నేతలకు వేద పండితులు వేద ఆశీర్వచనాలను అందించగా దేవస్థానం ఈఓ ఆకుల కొండలరావు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రంతో గౌరవ సత్కారం చేసి, అమ్మవారి ఫోటో, లడ్డు ప్రసాదాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో జరుగుతున్న ఆషాఢమాసోత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషికి అమ్మవారి దీవెనలు ఉండాలని, అభివృద్ధి కార్యక్రమాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ప్రజల మంచి కోసం నిరంతరం తపిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, కూటమి ప్రభుత్వానికి అమ్మవారి శక్తిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. భగవంతుని కరుణాకటాక్షాలతో సుపరిపాలనను మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు చైర్మన్ పొట్లూరి రవి కుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వల్లభనేని వెంకటరావు, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని రంగబాబు, కొడాలి రామరాజు, జనసేన నాయకులు తోట చిన్నారి, అడపా బాబి, కటకం కొండ, కూనప రెడ్డి ప్రతాప్, సింగంశెట్టి రామాంజనేయులు, మండల టిడిపి నాయకులు నరేంద్ర, చిట్టి బొమ్మ నరసింహారావు, మన్యం నాగేంద్రరావు, వెనిగళ్ల నాగేశ్వరరావు, వల్లభనేని బాబురావు, మాదాసు ప్రసాద్, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, శ్రీదర్, సత్య సాయి, గోవాడ శివ, గరికపాటి రాంబాబు,బొర్రా నాగేశ్వరరావు, ఈడే మోహన్, ఈడే కృష్ణ, పెన్నేరు రమేష్, పామర్తి సత్తిబాబు, అంకాలరావు, మురాల నరేష్, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజి, చాపరాల రాజ,అబ్దుల్ సత్తార్, జానీ,బొప్పన శివప్రసాద్, తోట మల్లికార్జున్, వీరమాచినేని శివప్రసాద్, బొర్రా ప్రసాద్, తోట ప్రసన్నాంజనేయులు, సాయన పుష్పవతి, తూము పద్మజ, కొల్లు రమ్య, గొర్ల శ్రీ లక్ష్మీ, మరీదు నాగలక్ష్మి, తెల్లాకుల నాగలక్ష్మి, మన్యం పద్మావతి, రమాదేవి, సుష్మ, సుధారాణి, శాంతి, తులసి రాణి, బేగం, శివమ్మ, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సుధాకర్ ఐడియల్ స్కూల్‌లో మెగా పేరంట్స్, టీచర్స్ డే

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్ ఐడియల్ స్కూల్ లో మెగాపేరంట్స్, టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిధిగా చైర్మన్ సుధాకరరెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, టీచర్లకు అభినందనలు తెలిపారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు, టీచర్లు ప్రముఖంగా తమ పాత్రను పోషిస్తు ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఎప్పుడు ఏం చేస్తున్నారోనని ఒక కంట కనిపెడుతూ వారి భవిష్యత్తును సరైన మార్గంలో పెట్టేందుకు టీచర్లతో సహకరించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం పట్ల తల్లిదండ్రులకు ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. అదేవిధంగా స్కూల్ ఉన్నతంగా ఎదిగేందుకు తల్లిదండ్రులు తమ అమూల్యమైన సలహాలను కూడా ఇవ్వాలని కోరారు.

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



**పెదన, మేజర్ న్యూస్ :** బాల్యం నుంచే విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పించవలసిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఉందని నందమూరి గ్రామ సర్పంచ్ పరసా నరసింహారావు అన్నారు. పెదన మండలం నందమూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెంబర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలను అవగాహన చేసుకొని కొని చదివినప్పుడే ఉన్నత విద్యలో రాణించవచ్చని చెప్పారు. పంచాయతీ సెక్రటరీ కే జానకి లక్ష్మి,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ సీనియర్ ఉపాధ్యాయులు కే సత్యనారాయణ, గణేష్,వై లక్ష్మణరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కంచికచర్ల జూలై 10 మేజర్ న్యూస్ :** ఆషాఢమాసం గురు పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ దేవిగా అలంకరించారు. కంచికచర్లలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం ఉదయం నుంచే మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు.మహిళలు లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామం పారాయణం చేసి, కుంకుమ పూజలు నిర్వహించారు. జై వాసవి జై జై వాసవి అంటూ అమ్మవారి నామస్మరణంతో ఆలయం మారుమోగింది. ఆలయ అర్చకులు మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999